## సైదాపూర్ లో ఘనంగా మొహర్రం పండగ..

కొండాపూర్ ప్రజా జ్యోతి



మొహర్రం పండగ హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని ఆత్మ కమిటీ చెర్మెన్ వై. ప్రభు అన్నారు. గురువారం రాత్రి సైదాపూర్ లో మొహర్రం ఉత్సవాల నిర్వాహకుడు సయ్యద్ హాజీ పటేల్ ఆధ్వర్యంలో పీర్ల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల మసీదులో పీర్లకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. మాజీ సర్పంచ్ రామా గౌడ్ మాట్లాడుతూ సైదాపూర్ లో మొహరం ఉత్సవాలను హాజీ పటేల్ ప్రతి ఏటా ఘనంగా నిర్వహించడం ఆనందించదగిన విషయం అన్నారు. అనంతరం భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదాలను అందజేశారు. ముస్లింలు, గ్రామస్తులు కులమతాలకు అతీతంగా పెద్ద ఎత్తున పీర్ల ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మల్ రెడ్డి, నాయకులు వెంకటేశం గౌడ్, ఫర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.






# వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి




విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి సేవలందించాలి

మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

విద్యార్థుల భద్రత, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి:: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో

# ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరం కృషి చేద్దాం : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు

మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో విస్తృత చైతన్యం అవసరం : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ




సంగారెడ్డి,ప్రజా జ్యోతి జూన్ 25

ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో, యువత భవిష్యత్తుకు మాదకద్రవ్యాల రహిత సమాజం అంతే అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్–2026)పై ఓటర్లలో - మిగతా3లో

## రోడ్డు విస్తరణ పేరుతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదు

– బాధితులకు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి

నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, జూన్ 25:

రోడ్డు విస్తరణ పేరుతో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో రోడ్డు విస్తరణ పేరుతో పేద ప్రజల ఇళ్లు, వ్యాపార సముదాయాలను తొలగించే చర్యలను వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి బాధిత కుటుంబాల తరఫున గురువారం సబ్ కలెక్టర్ ఉమాహారతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధికి తాము ఎప్పుడూ వ్యతిరేకం కాదని, రహదారులు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధి పేరుతో పేద ప్రజల జీవనాధారాలను దెబ్బతీయడం, వారిని రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం పట్టణంలోని అనేక రహదారులు గుంతలతో అధ్వాన్నంగా మారాయని, వర్షపు నీటి పారుదల సమస్యలు కూడా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పూర్తి వివరాలు వెల్లడించకుండా నోటీసులు జారీ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమన్నారు.



ఇళ్లను తొలగించే ముందు బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, ప్రత్యామ్నాయ నివాస సౌకర్యాలు కల్పించాలని, వారి జీవనాధారానికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పట్టణ శివారులో నిర్మాణంలో ఉన్న బైపాస్ రహదారి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాయమైపోతున్న యువత

ఒక్క సిగరెట్ చాలు జీవితం నాశనానికి
గంజాయి, డ్రగ్స్‌కు బానిసైతే కుటుంబానికి కన్నీళ్లే..
ఎస్ ఐ శంకర్

**అల్లాదుర్గం, జూన్ 25 (ప్రజాజ్యోతి)** గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు, ముఖ్యంగా యువత దూరంగా ఉండాలని అల్లాదుర్గం ఎస్సై శంకర్ సూచించారు. సరదాగా మొదలయ్యే చెడు అలవాట్లు క్రమంగా వ్యసనాలుగా మారి యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తాయని ఆయన హెచ్చరించారు. గురువారం అల్లాదుర్గం మండల కేంద్రంలో 'ఆపరేషన్ పరివర్తన'లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, స్థానిక యువకులు, కలిసి ప్రధాన రహదారిపై మానవహారం ఏర్పాటు చేసి, వాహనదారులకు, పాదచారులకు డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.

**"సరదా కాస్తా శాపంగా మారుతుంది" – ఎస్సై శంకర్**

ఈ సందర్భంగా ఎస్సై శంకర్ మాట్లాడుతూ, "మాదకద్రవ్యాల వినియోగం అత్యంత ప్రమాదకరం. స్నేహితుల ఒత్తిడితోనో, సినిమాలు చూసి సరదా కోసమో ఒక్కసారి గంజాయి, డ్రగ్స్ జోలికి వెళితే ఇక ఆ ఊబి నుంచి బయటపడటం చాలా కష్టం. మొదట సరదాగా అనిపించిన అలవాటు క్రమంగా వ్యసనంగా మారి, శరీరాన్ని, మనసును, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుంది" అని అన్నారు. "గంజాయి, డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తి మెదడు సరిగా పనిచేయదు. జ్ఞాపకశక్తి కోల్పోతాడు. చదువుపై శ్రద్ధ ఉండదు. కోపం, చిరాకు, ఆందోళన, భ్రాంతులు పెరిగిపోతాయి. కాలేయం, కిడ్నీలు, గుండె, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతింటాయి. క్యాన్సర్, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారు. చివరికి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి" అని వివరించారు.

**యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి**

యువత మరియు విద్యార్థులు డ్రగ్స్ విషయంలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కోరారు. "మీ స్నేహితుల్లో ఎవరైనా గంజాయి, డ్రగ్స్ అలవాటు ఉంటే వెంటనే వారికి నచ్చజెప్పి దూరం చేయండి. లేదా మాకు సమాచారం ఇవ్వండి. మేము వారికి కౌన్సెలింగ్ ఇప్పించి మంచి దారిలో పెడతాం. మీరు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ 'ఒక్కసారి ట్రై చేద్దాం' అనే ఆలోచనకు రావద్దు. ఆ ఒక్కసారే మీ జీవితాన్ని నాశనం చేస్తుంది" అని సూచించారు. చదువు, క్రీడలు, యోగా, ధ్యానం, సంగీతం, చిత్రలేఖనం వంటి మంచి అలవాట్లతో మీ శక్తిని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన కోసం కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

**తల్లిదండ్రుల పాత్ర కీలకం**

యువత చిన్ననాటి నుండే మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా







తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్సై శంకర్ విజ్ఞప్తి చేశారు. "మీ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించండి. వారితో స్నేహపూర్వకంగా మెలగండి. రోజూ కొంత సమయం కేటాయించి వారి సమస్యలు, ఆలోచనలు తెలుసుకోండి. స్కూల్, కాలేజీ నుంచి ఇంటికి ఎప్పుడు వస్తున్నారు, ఎవరితో తిరుగుతున్నారు, డబ్బు ఎందుకు ఖర్చు చేస్తున్నారో గమనించండి. చిన్న వయసులోనే మంచి, చెడు గురించి, వ్యసనాల వల్ల కలిగే నష్టాల గురించి వారికి అర్థమయ్యేలా చెప్పండి" అని కోరారు. "పిల్లలకు మీరే మొదటి గురువులు. మీరు మంచి అలవాట్లు నేర్పితే వారు జీవితంలో గొప్పగా ఎదుగుతారు. నిర్లక్ష్యం చేస్తే దారి తప్పే ప్రమాదం ఉంది" అని తల్లిదండ్రులకు సూచించారు.

**విక్రయిస్తే కఠిన చర్యలు.. పీడీ యాక్ట్**

డ్రగ్స్ వాడటం, అమ్మడం, సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని ఎస్సై స్పష్టం చేశారు. "గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలు విక్రయించే వారిపై, సరఫరా చేసే వారిపై, సేవించేలా ప్రోత్సహించే వారిపై పోలీస్ శాఖ ఉక్కుపాదం మోపుతుంది. చీఖూా యాక్ట్ కింద కేసులు నమోదు చేసి 10 నుంచి 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడేలా చేస్తాం. అవసరమైతే పాత నేరస్తులపై, పదేపదే నేరాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్ కూడా ప్రయోగిస్తాం" అని హెచ్చరించారు. అల్లాదుర్గం మండలాన్ని 'డ్రగ్స్ ఫ్రీ మండలం'గా మార్చడానికి ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, మీ ప్రాంతంలో ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా, సేవిస్తున్నా వెంటనే 100,1908 నంబర్‌కు లేదా అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి, రివార్డు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గాలయ్య, స్థానిక యువకులు, పాల్గొన్నారు. పాల్గొన్న వారందరితో ఎస్సై శంకర్ "సే నో టు డ్రగ్స్" అని ప్రతిజ్ఞ చేయించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే.. మాజీ ఎమ్మెల్యే



**కొల్చారం (ప్రజాజ్యోతి) జూన్ 25:** హైదరాబాద్ కొంపల్లి లోని నిమ్మల కన్వెన్షన్ హాల్ లో జరిగిన మండల కేంద్రం కొల్చారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ చౌరిగారి నాగభూషణం మేఘమాల దంపతులు కుమారుడు సాయికృష్ణ కు మెదక్ కు చెందిన గౌడి పద్మ వెంకటేష్ ల కూతురు వధువు శృతి తో గురువారం జరిగిన వివాహానికి నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి లు హాజరై వదువరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలలో మండల సర్పంచుల పోరం అధ్యక్షులు యాబన్నగారి రవితేజ రెడ్డి,మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు గౌరీశంకర్, యువత అధ్యక్షులు తునుకుల పల్లి సంతోష్ రావు, మాజీ జడ్పీటీసీ ముత్యం గారి సంతోష్, సర్పంచులు వెంకట్ గౌడ్ ( గజినీ ) ఆంజనేయులు, విష్ణు వర్ధన్ రెడ్డి,రాజగౌడ్, నాగరాజు, గ్యాస్ కృష్ణ, చిన్న రాములు, ఆంజనేయులు,అంజనీపుత్ర, గౌరీశంకర్, జర్నలిస్ట్ లు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, యేసు రత్నం, రమేష్, రాజు, వంశీ, శివకుమార్, యాదగిరి, భూపాల్,శ్రీధర్, నవీన్, శ్రీధర్ తదితర నాయకులు, అధికారులు హాజరయ్యారు.

## పిల్లల ఎదుగుదలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశం**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల శారీరక ఎదుగుదలపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆర్డీవో రామక్రిష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్ లతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రభుత్వ మెనూ ప్రకారం బలవర్ధకమైన సంపూర్ణ పౌష్టికాహారాన్ని నిరంతరం అందించాలన్నారు. వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేని పిల్లలను గుర్తించి వారికి పౌష్టికాహారం సక్రమంగా అందేలా చూడాలన్నారు. కేంద్రాల పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చెక్ పవర్ పై వస్తున్న ఉదంతాలను ప్రభుత్వం ఖండించాలి

**మండల ఉప సర్పంచ్ ల డిమాండ్**

**కొల్చారం ( ప్రజాజ్యోతి) జూన్ 25 :** ఉప సర్పంచ్ ల చెక్ పవర్ తీసేస్తున్నారని వస్తున్న వార్తలను ప్రభుత్వం వెంటనే ఖండించాలని మండల ఉప సర్పంచ్ లు డిమాండ్ చేశారు. గురువారం హలో ఉప సర్పంచ్ చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ తరలి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలం ఉపసర్పంచ్ లు మాట్లాడుతూ ఉప సర్పంచ్లకు 5 వేల రూపాయలు మరియు వార్డు మెంబర్లకు 3 వేల గౌరవ వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. శిలాఫలకలపై సర్పంచ్ పేరుతో పాటు ఉపసర్పంచ్ పేరు వార్డు మెంబర్ల పేర్లు చేర్చాలన్నారు. స్టాండింగ్ కమిటీల్లో వైస్ చైర్మన్ గా ఉప సర్పంచ్ పేరు చేర్చాలన్నారు.
నిర్మాణాల్లో సర్పంచ్ కార్యదర్శి తో పాటు ఉప సర్పంచ్లకు కూడా



సంతకం పెట్టే అధికారం కలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ ఉపసర్పంచ్ ఆరే రవీందర్.. శ్రీనివాస్ గౌడ్, సురేష్, నాగరాజు, నర్సింలు, గోపి, చలం నర్సింలు, శేఖర్,సుధాకర్, శివ తదితరులు పాల్గొన్నా రు.

# స్వర్ణకారులపై పోలీసుల వేధింపులను ప్రభుత్వం అరికట్టాలి

జిల్లా అధ్యక్షులు పూన రవిందర్ చారి, ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్ చారి





**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 24:** స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్, వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మెదక్ కలెక్టరేట్ ముందు విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఏఓకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు పూన రవిందర్ చారి, ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్ చారి లు మాట్లాడుతూ జి.ఓ.272 కు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. దీనివల్ల దొంగిలించబడిన బంగారానికి సంబంధించి నిరాధారమైన రికవరీ చర్యల నుండి స్వర్ణకారులకు రక్షణ లభిస్తుందన్నారు. చేనేత, గీత కార్మికుల మాదిరిగానే, 50 ఏళ్లు పైబడిన స్వర్ణకారులకు కూడా రూ.5 వేల పెన్షన్ అందించాలని, వృత్తిని కోల్పోయి ఆత్మహత్యలు చేసుకున్న స్వర్ణకారులకు ఆర్థిక సహాయం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. స్వర్ణకారుల వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడాలని, కీ.శే.డా. వై.ఎస్. రాజశేఖర్రెడ్డి ఆమోదించిన 5 మెన్ కమిటీ నివేదిక తమిళనాడు తరహా తెలంగాణలో అమలు చేయాలన్నారు. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ తరహా స్వర్ణకారుల కార్పోరేషన్ వెల్ఫేర్ బోర్డ్ తెలంగాణలో ఏర్పాటు చేయాలి. స్వర్ణకారుల పోలీస్ వేధింపులను ప్రభుత్వం అరికట్టాలి. విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం జిల్లా రాష్ట్ర కార్యదర్శి నెమలి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి వెంకటేశం, పట్టణ అధ్యక్షులు బ్రహ్మచారి, కార్యదర్శి వేణు, కోశాధికారి కాశీనాథ్, శంకర్ దయాళ్ చారి, బ్రహ్మచారి, రవి, శ్రీనివాస్ చారి, జెఎల్ శ్రీనివాస్ చారి, నవీన్ రవీందర్ చారి, రమేష్ చారి, నరేష్ చారి, సిద్దిరాములు, కిశోర్, నాగేందర్, స్వర్ణకారులు పాల్గొన్నారు.

# గిరిజనులు ఆరాధ్యుడు సేవాలాల్ మహారాజ్





బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి

భవాని మాత -- సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహణ..

పెద్దబాయి తండాలో భక్తి పారవశ్యంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం..

**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 25 :** బంజారా సమాజ ఆరాధ్య దైవమైన భవాని మాత కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు.మెదక్ మండలంలోని పెద్దబాయి తండాలో గురువారం శ్రీశ్రీశ్రీ భవాని మాత -- సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని తండావాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మార్గదర్శకు డైన సేవాలాల్ మహారాజ్ చూపిన సేవా భావం, మానవతా విలువలు, ధర్మబోధనలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. యువత సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడమే కాకుండా ఐక్యత, సోదరభావం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. పెద్దబాయి తండా ప్రజలు ఎంతో ఐక్యంగా ఈ మహోత్స వాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. భవాని మాత ఆశీస్సులతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నా రు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించా రు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మార్గం, మాజీ సర్పంచ్ వెంకటేశం, ఏడుపాయల దేవస్థానం చైర్మన్ మాజీ బాలగౌడ్ బిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు గంజి నవీన్, నాయకులు, చంద్ర మెహన్ గౌడ్, తండా పెద్దలు, యువకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వేడుకలకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ఘన ఆహ్వానం

గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ మహోత్సవాలు

భక్తి వైభవంతో ఎల్లమ్మ తల్లి మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి



**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) జూన్ 25:** వెల్దుర్తి మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ 11వ వార్షికోత్సవ మహోత్సవాల సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఈ నెల 28, 29, 30 తేదీలలో జరగనున్న ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఎమ్మెల్యేను కోరారు. రేణుకా ఎల్లమ్మ తల్లి కటాక్షంతో ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదండ కృష్ణగౌడ్, నాలాచెరువు నరసింహగౌడ్, జగ్గా అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## ఘనంగా పిఎసిఎస్ చైర్మన్ మల్లేశం గుప్తా జన్మదిన వేడుకలు



**పాపన్నపేట (ప్రజాజ్యోతి ) జూన్ 25 :** పాపన్నపేట మండల పిఎసిఎస్ చైర్మన్ మల్లేశం గుప్తా, శంకరంపేట్ బిఆర్ఎస్ యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి నాగరాజు జన్మదిన వేడుకలు . బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నాయకుల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలను ఆనందోత్సా హాల మధ్య నిర్వహించి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మల్లేశం గుప్తా సహకార రంగ అభివృద్ధికి,రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అలాగే అత్తెలి నాగరాజు యువతను పార్టీ వైపు ఆకర్షిస్తూ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇద్దరూ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రేపే విగ్రహా ప్రతిష్ట

**అంసానిపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు**

**శ్రీ రేణుక మాత జమదగ్ని కళ్యాణ మహోత్సవము**



**కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 25:** మండల పరిధిలోని అంశాన్పల్లి గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రేణుక ఎల్లమ్మ విగ్రహా ప్రతిష్ట ఆలయ ఉత్సవాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి నేతృత్వంలో ఆలయ పురహితులు కిరణ్ కుమార్ శర్మ వేద మంత్రముల మధ్య మొదటి రోజు గురువారం నాడు గణపతి



పూజ, పుణ్యాహ వాచనము, పరిషత్ ప్రాయశ్చిత్తం, పంచగవ్య ప్రాశనం, రక్షా బంధనం, ఋత్విగ్వరణం, అంకురారోపణం, యాగశాల ప్రవేశము, అంఖడదీప స్థాపనమ్, గోపూజ, అగ్ని ముఖమ్ సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్ధ సాధకే । శరణ్యే త్రయంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥ నిర్వహించారు. నిజ జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి శనివారము అనూరాధ నక్షత్రయుక్త సింహ లగ్న సుమూహూర్తం ఉ॥ 10:36 ని॥లకు అంసాన్పల్లి గ్రామం లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ప్రతిష్టా మహోత్సవము చేయుటకు శ్రీశ్రీశ్రీ యతివర మాధవానంద స్వామి వారు పార్వతీ పరమేశ్వరుల అనుగ్రహంతో బ్రాహ్మణోత్తములచే ప్రతిష్ట జరుగనుంది. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు ఉన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో

# ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి

-మొదటిపేజీ తరువాయి




అవగాహన కల్పించడంతో పాటు మాదకద్రవ్యాలను నిర్మూలించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టరేట్ నుంచి ఐబీ గెస్ట్ హౌస్ వరకు గురువారం నిర్వహించిన 2కె రన్‌ను వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందిస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావాలని, చిరునామా మార్పులు, పేరు సవరణలు, ఇతర వివరాల నవీకరణ కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటరు జాబితా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేటి నుంచి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని, ప్రజలు సరైన వివరాలను అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



అలాగే మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజానికి, ముఖ్యంగా యువతకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని పేర్కొంటూ, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా యువత తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత చెడు అలవాట్ల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు 'నో' చెప్పి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ 2కె రన్‌లో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, సాంస్కృతిక సారథి కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న లక్ష రూపాయల బంగారు ఆభరణాలు బాధితురాలికి అప్పగింత

**ఆటో డ్రైవర్ నిజాయితీకి పోలీసుల ప్రశంసలు**




**రేగోడు, జూన్ 25 (ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లా రేగోడు మండలం టి.లింగంపల్లికి చెందిన విజయ రోడ్డుపై పోగొట్టుకున్న సుమారు లక్ష రూపాయల విలువైన బంగారు ఆభరణాలు నిజాయితీతో తిరిగి బాధితురాలికి చేరాయి. సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం బెల్లాపూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ విజయ్‌కుమార్ ఆభరణాలను గుర్తించి వెంటనే పోలీసులకు అప్పగించడం అభినందనీయంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. టి.లింగంపల్లికి చెందిన విజయ తన బంగారు ఆభరణాలను రోడ్డుపై పోగొట్టుకోగా, వాటిని గమనించిన ఆటో డ్రైవర్ విజయ్‌కుమార్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా పోలీసులకు అప్పగించాడు. అనంతరం ఎస్ఐ పోచయ్య, ఆర్‌పీఐ ఉపాధ్యక్షులు, న్యాయవాది అలిగే జీవన్, టి.లింగంపల్లి సర్పంచ్ ఆనందం సమక్షంలో ఆభరణాలను బాధితురాలు విజయకు అందజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ విజయ్‌కుమార్ చూపిన నిజాయితీని పోలీసులు, గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు అభినందించారు. నేటి సమాజంలో ఇలాంటి నిజాయితీ గల వ్యక్తులు ఆదర్శంగా నిలుస్తారని కొనియాడారు.

## కార్యకర్తలతో కంఠా ఆత్మీయ పలకరింపు

**ముచ్చటించిన జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి**

**మంబోజిపల్లి చౌరస్తాలో టీ తాగుతూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న నేత..**



**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 25:** మెదక్ మండలం మంబోజిపల్లి చౌరస్తా వద్ద ఉన్న టీ స్టాల్‌లో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టీ తాగుతూ ఆత్మీయంగా పలకరిస్తూ ముచ్చటించారు. ఈ సందర్భంగా కార్యకర్తల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ వారి కుటుంబ పరిస్థితులు, స్థానిక సమస్యలపై చర్చించారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు ఎప్పుడూ కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సూచించా రు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనతో కలిసి టీ తాగుతూ వివిధ అంశాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. స్థానిక రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై కూడా చర్చ జరిగినట్లు తెలిపారు. కార్యకర్తలతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయా లను తెలుసుకోవడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేరడిగుంట--మక్తగూడెం అభివృద్ధికి

# కలెక్టర్‌ను కలిసిన సర్పంచ్

**అందోలు, జూన్ 25 (ప్రజాజ్యోతి):** నేరడిగుంట--మక్తగూడెం గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై గ్రామ సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ యాదవ్ గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదల, అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, తాగునీటి సౌకర్యాల విస్తరణ, పారిశుద్ధ్య చర్యలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు తదితర అంశాలను వినతిపత్రంలో ప్రస్తావించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో సర్పంచ్ సాయికిరణ్ యాదవ్ గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సవివరంగా చర్చించారు. వినతిపత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ గ్రామ సమస్యలపై సానుకూలంగా స్పందించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లా యంత్రాంగం తరఫున గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ హామీ ఇవ్వగా, ప్రజల



అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నేరడిగుంట--మక్తగూడెంను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ యాదవ్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషించడం అభినందనీయమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ భేటీతో గ్రామ అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరే అవకాశాలు ఉన్నాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కీళ్ల మార్పిడి లేకుండానే అధునాతన 'కీళ్ల పరిరక్షణ' చికిత్సలు

ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ ఆదిత్య రెడ్డి




**జహీరాబాద్, జూన్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** ఆర్థోపెడిక్ వైద్య రంగంలో సరికొత్త విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ముఖ్యంగా కీళ్ల మార్పిడి అవసరం లేకుండానే సహజమైన కీళ్లను కాపాడు కునే 'కీళ్ల పరిరక్షణ చికిత్సలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయని సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఆదిత్య రెడ్డి తెలిపారు. జహీరాబాద్, పట్టణంలోని సిటీ సెంటర్ ఆసుపత్రిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ట్రామా (ఫ్రాక్చర్లు), రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, ఆర్థ్రోస్కోపీ మరియు స్పోర్ట్స్ ఇంజూరీస్ (కీహోల్ సర్జరీలు) విభాగాల్లో నిపుణులైన ఆయన, వైద్య రంగంలో వచ్చిన పలు అధునాతన చికిత్సా విధానాలను వెల్లడించారు. వృద్ధుల్లో తుంటి ఫ్రాక్చర్లకు సురక్షిత చికిత్స, వృద్ధాప్యంలో ఎముకలు బలహీనపడటం (ఆస్టియోపోరోసిస్) వల్ల చిన్నపాటి గాయాలకే తుంటి ఎముకలు (నెక్ ఆఫ్ ఫీమర్) విరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.గతంలో ఇటువంటి కేసుల్లో ఎముకలు చాలా మెత్తగా ఉండటం వల్ల మేకులు వేయడం సాధ్యపడక, తప్పనిసరి పరిస్థితుల్లో కీళ్ల మార్పిడి (హెమిఆర్థ్రోప్లాస్టీ) చేయాల్సి వచ్చేది. వయసు పైబడటం వల్ల ఈ సర్జరీల్లో రిస్క్ ఎక్కువగా ఉండేది. కానీ ఇప్పుడు సరికొత్త 'సిమెంట్ ఆగ్మెంటేషన్' కలిగిన ప్రత్యేక మైన మేకుల ద్వారా కీళ్ల మార్పిడి అవసరం లేకుండానే విరిగిన ఎముకలను విజయవంతంగా అతికించ వచ్చని, దీనివల్ల రిస్క్ చాలా తక్కువగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్ తో మోకాళ్ల నొప్పులకు చెక్ 50 ఏళ్ల లోపు ఉండి, ప్రాథమిక దశలో మోకాళ్ల అరుగుదల (ఆస్టియోఆర్థరైటిస్) సమస్యతో బాధపడే వారికి గతంలో మోకాళ్ల మార్పిడి సర్జరీ వరకు వేచి చూడటం లేదా నొప్పితో బాధపడటం మినహా మరో మార్గం ఉండేది కాదు. కానీ ఇప్పుడు 'కోల్డ్ రేడియోఫ్రీక్వెన్సీ అబ్లేషన్' విధానం ద్వారా నొప్పిని కలిగించే నరాలను నిష్క్రియం చేస్తారు. దీని వల్ల నొప్పి తగ్గి, రోగులు సులభంగా ఫిజియో థెరపీ చేసుకునే వీలుంటుంది. ఇది మోకాళ్ల సహజ జీవిత కాలాన్ని మరికొన్ని ఏళ్లు పెంచి, వైకల్యం లేని సౌకర్య వంతమైన జీవితాన్ని అందిస్తుంది. యువకుల్లో మోకాళ్ల వంకర్ల సవరణ ?యువ రోగులలో మోకాళ్ల వంకర్ల వల్ల వచ్చే ఆస్టియో ఆర్థరైటిస్ సమస్యకు 'హై టిబియల్ ఆస్టియోటమీ' అనే అలైన్‌మెంట్ కరెక్షన్ సర్జరీ ద్వారా వంకర్లను సరిచేయ వచ్చు. ఇది సహజ సిద్ధమైన కీళ్ల ఆయుష్షును పెంచి, సాధారణ జీవనశైలిని సాగించడానికి దోహద పడుతుంది. క్రీడాకారుల కీళ్ల గాయాలకు 'కీహోల్' సర్జరీలు క్రీడల్లో జరిగే గాయాల వల్ల కీళ్లలోని మృదులాస్థి (కార్టిలేజ్) దెబ్బతిని, బరువు పడినప్పుడు తీవ్రమైన నొప్పి వస్తుంది. యువ అథ్లెట్లలో కీళ్ల మార్పిడి చేయడం సరైన పద్ధతి కాదు. అందుకే యశోద హాస్పిటల్స్‌లో ఆర్థ్రోస్కోపిక్ (కీహోల్) సర్జరీ ద్వారా 'కాండ్రోఫిల్లర్' 'హైలాఫాస్ట్' 'ఆటోకార్ట్' వంటి అధునాతన పద్ధతుల్లో దెబ్బతిన్న కార్టిలేజ్ భాగాలను విజయవంతంగా పునర్నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతినెలా పట్టణం లోని సిటీ హాస్పిటల్ యందు అందుబాటులో.. ఈ సరి కొత్త అధునాతన చికిత్సలన్నీ సికింద్రాబాద్ యశోద హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయని డాక్టర్ ఆదిత్య రెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రతినెలా మొదటి, మూడవ శుక్రవారాల్లో ఉదయం 11నుండి 2గంటల వరకు జహీరాబాద్ పట్టణంలోని 'సిటీ సెంటర్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్'లో సంప్రదింపుల కు అందు బాటులో ఉంటారని పేర్కొన్నారు. మోకాళ్లు, కీళ్ల సమస్యలతో బాధపడే రోగులు ఈ అవకా. శాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి,హాస్పిటల్ యాజ మాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందోల్‌లో పలు వివాహ వేడుకలకు హాజరైన మంత్రి దామోదర్



**అందోలు, జూన్ 25 (ప్రజాజ్యోతి):**అందోల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈసందర్భంగా వివాహ బంధంతో ఒక్కటైన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో సుఖసంతోషాల మధ్య కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం వధూవరుల కుటుంబ సభ్యులను, బంధుమిత్రులను కలిసి అభినందనలు తెలిపారు. వివాహ వేడుకలకు హాజరైన ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో వివాహ వేడుకల్లో ప్రత్యేక ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మార్థి పీఏసీఎస్ మార్తి జొన్నల కొనుగోలు రైతుల ఖాతాల్లో రూ.55 లక్షలు జమ..

సర్పంచ్ ఎన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి.

సహకార సిబ్బంది మరియు సర్పంచ్ విజయలక్ష్మి రవీందర్ రెడ్డి అధ్యయనంలో శాసనసభ్యులు డాక్టర్ బి సంజీవరెడ్డి కి సన్మానం



**కల్హే ర్.25.జూన్.ప్రజా జ్యోతి** మార్థి పీఏసీఎస్ మార్తి పరిధిలో జొన్నల కొనుగోలు చేసిన రైతులకు ప్రభుత్వం సకాలంలో చెల్లింపులు చేసింది. ఆరు లారీల జొన్నల కొనుగోలుకు సంబంధించి 66 మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.55 లక్షలు జమ కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు సకాలంలో నగదు జమ కావడానికి సహకరించిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. మార్థి సర్పంచ్ ఎన్నం విజయలక్ష్మి రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ శ్యామల శివయ్య, వై. నరసింహారెడ్డి, వై. జితేందర్ రెడ్డి, సొసైటీ సిబ్బంది రైతులకు అందించిన సహకారాన్ని అభినందించారు. జొన్నల కొనుగోలు ప్రక్రియలో సహకరించిన రైతులు, సొసైటీ సిబ్బంది, సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. రైతుల ఖాతాల్లో చెల్లింపులను సకాలంలో జమ చేసిన ప్రభుత్వానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు

## జూన్ 28న 0-5 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

**జూన్ 28న బూత్‌లలో, 29-30 తేదీల్లో ఇంటింటి సర్వే ద్వారా పోలియో చుక్కలులి**

**జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి .... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 25:--** జిల్లాలో జూన్ 28 నుండి 30 వరకు నిర్వహించనున్న పల్స్ పోలియో జాతీయ టీకా కార్యక్రమాన్ని అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. జిల్లాలో మొత్తం 1,80,405 మంది ఐదేళ్లలోపు చిన్నారులను పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా కవర్ చేయడానికి లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జూన్ 28న 1137 పోలియో బూత్‌ల ద్వారా పోలియో చుక్కలు వేస్తారని , 28న పోలియో చుక్కలు వేసుకోని పిల్లలకు జూన్ 29, 30 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని వెల్లడించారు. దేశాన్ని పోలియో రహితంగా కొనసాగించేందుకు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ ఐదేళ్లలోపు పిల్లలను సమీప పోలియో బూత్‌కు తీసుకువెళ్లి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, మహిళా సంఘాలు, సామాజిక సంస్థలు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జూన్ 28న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పల్స్ పోలియో బూత్‌లకు తమ ఐదేళ్లలోపు పిల్లలను తప్పనిసరిగా తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించాలని కలెక్టర్ తల్లిదండ్రులకు సూచించారు. పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.

## ఓటు హక్కును కాపాడుకోండి..

**ఎస్ఐఆర్‌లో తప్పనిసరిగా పాల్గొనండి**

**జోగిపేటలో అవగాహన కల్పించిన ఆర్డీవో రమేష్ బాబు**




**అందోలు, జూన్ 25 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు అని, దానిని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని అందోల్ ఆర్డీవో రమేష్ బాబు పిలుపునిచ్చారు. గురువారం జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన తన బృందంతో కలిసి పరిశీలించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, సమాజంలో ప్రతి ఒక్కరి స్వరాన్ని వినిపించే శక్తి ఓటుకు మాత్రమే ఉందన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు కావడంతో పాటు ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితా ఖచ్చితత్వం ఎన్నికల పారదర్శకతకు, ప్రజాస్వామ్య బలోపేతానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణలు, ఇతర వివరాల నవీకరణ వంటి అంశాలపై ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని, ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్త పడాలని కోరారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన ఆర్డీవో రమేష్ బాబు, నిర్వహణ తీరును సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అందోల్ తహసీల్దార్ మధుకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రజల్లో ఓటు హక్కుపై చైతన్యం పెంపొందించేందుకు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గుర్తింపు లేకుండా పోయిన బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారుల శ్రేణులు

**ఇతర పార్టీ నాయకులకు టిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు గౌరవ పదవులు**

**కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడ్డ పనిచేసిన కార్యకర్తకు గుర్తించాలి**

**ఇతర పార్టీల నుండి వచ్చిన వారికి కాదు**

**జహీరాబాద్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ మహమ్మద్ ఇమ్రాన్**



**జహీరాబాద్, జూన్ 25(ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ ఎమ్మెల్యే మాణిక్ రావు ఎందుకు మౌనంగా ఉంటున్నారు. కొంత మంది ఎలాంటి పదవుల్లో లేకపోయినా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారు. వారి పట్ల ఎమ్మెల్యే ఎందుకు మౌనంగా ఉంటున్నారు. కార్యకర్తల మనో భావాలు దెబ్బతీసేలా వివరించడం కరెక్ట్ కాదు అని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో వర్గాలుగా విభజించబడి పార్టీకి నష్టం చేకూరుతుంది. హైకమాండ్ ఎందుకు మౌనంగా ఉంటుంది. ఇప్పటికైనా మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు దృష్టికి తీసుకువెళ్తాం. ఈ విషయంపై వారికి తెలియచేస్తాం. ఇలాంటివి మరొక్కసారి జరగకుండా చూడాలని హరీష్ రావుకు, నియోజకవర్గం ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేస్తాం. ఉద్యమం కాలం నుండి ఇప్పటివరకు పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తలకు విడ దీసేలా వెవరిచ్చడం కరెక్టు కాదు అంటున్న మొహమ్మద్ ఇమ్రాన్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జహీరాబాద్ మున్సిపాలిటీ ఏరియా 10 నంబర్ వార్డ్ ఓడిపోవడానికి సరైన అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోకపోవడం వల్లే 10 నంబర్ వార్డ్ ప్రజలు ఇతర పార్టీకి అవకాశం ఇచ్చాయి కాబట్టి 10 నంబర్ వార్డ్ లోకల్ కార్యకర్తకు అవకాశం ఇచ్చి ఉంటే బిఆర్ఎస్ కౌన్సిలర్ గా గెలిచేవారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ చైర్మన్ ఉండేవాడు 10 నంబర్ వార్డ్ కు సంబంధించిన క్యాండిడేట్ లేక పోవడం వల్ల ప్రజలు ఇతర పార్టీ నాయకునికి అవకాశం ఇచ్చారు.ఇంత జరుగుతున్న చూసి చూడనట్టు వెవరిస్తున్న పార్టీ పెద్దలు ఇది ఎంతవరకు కరెక్టు దీనిపై హైకమాండ్ కు ఫిర్యాదు చేస్తాం అని అన్నారు.

## ఇంటింటి ఓటర్ గణన సవరణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**తాసిల్దార్ బి.అశోక్**



**కొండాపూర్ (ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కొండాపూర్, తెర్పోల్,గొల్లపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్ (ఇంటింటి ఓటర్ గణన సవరణ) కార్యక్రమం గురువారం బి ఎల్ ఓ, ఆర్డిఓ అధికారులు ప్రారంభించి ఈ సందర్భంగా బిఎల్వోలు ఇంటింటికి తిరిగి ఓటర్ల గణనకు సంబంధించిన ఇంటి యజమానులకు అందజేసి కుటుంబ వివరాలను సేకరించారు స్థానిక తాసిల్దార్ బి అశోక్ మాట్లాడుతూ సర్ కార్యక్రమం ఈనెల 25వ తేదీ జులై 24వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బి ఎల్ వో లు ఇంటింటికి తిరిగి ఇంటి యజమానుల సంబంధించిన వివరాలను సేకరిస్తారన్నారు. అర్హులైన వారి ఓటర్లను ఓటర్ జాబితా చేర్చి అనరుల ఓట్లను తొలగిస్తారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటుకు సంబంధించిన సమాచారాన్ని ఫారంలో నింపి బి ఎల్ వో లకు అందజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## కల్హేర్ మండలంలో ని మహాదేవపల్లి గ్రామ పంచాయతీ. లో ప్రారంభమైన ఎస్ఐఆర్ ప్రక్రియ.. సర్పంచ్ నాగధర్ లక్ష్మి పోచయ్య



**కల్హే ర్. 25.జూన్. ప్రజా జ్యోతి** కల్హేర్: కల్హేర్ మండల పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ గురువారం అధికారికంగా ప్రారంభమైంది. ఓటరు జాబితా సవరణలు, కొత్త ఓటర్ల నమోదు లక్ష్యంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ల ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. అర్హులైన ఓటర్లకు ఎన్యుమరేషన్ పత్రాలను అందజేస్తూ, అవసరమైన సమాచారం నమోదు చేస్తున్నారు. ఓటరు జాబితాలో పేర్లు చేర్పించడం, తప్పుల సవరణ, చిరునామా మార్పులు, అర్హత లేని పేర్ల తొలగింపు వంటి అంశాలను పకడ్బందీగా పూర్తి చేయడమే ఎస్ఐఆర్ లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ బీఎల్ఓలకు సహకరించి, సరైన వివరాలు అందించాలని కోరారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమ విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 25 :** జిల్లాలో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) -- 2026 కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పారదర్శకమైన, తప్పులులేని ఓటరు జాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అడిషనల్ కలెక్టర్ సంగీతతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఐ ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను ధృవీకరించడం, ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాలో నేటి నుండి ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సహకరించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు తెలిపారు. అనంతరం జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, సూచనల స్వీకరణ, జూలై 31 నుంచి సెప్టెంబర్ 28 వరకు వాటి పరిశీలన, పరిష్కారం చేపట్టి, అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నియమ నిబంధనల ప్రకారమే ఎస్ఐఆర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు



ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అదే సమయంలో ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటరు నమోదులు ఉండకుండా పరిశీలిస్తున్నామని తెలిపారు.ఓటర్ల వివరాల ధృవీకరణలో ప్రజలు బీఎల్‌వోలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ఇంటింటికి వచ్చే బీఎల్‌వోలకు అవసరమైన సమాచారం అందించేలా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంగీత, తహసీల్దార్ జయరాం, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వృద్ధ దంపతుల భూమిని కబ్జా చేసిన మంత్రి, ఎమ్మెల్యే

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చంద్రగిరి వైసీపీ ఇంచార్జ్**

**తిరుపతి :** రాత్రి పట్టాలు రద్దు చేసి, పగలు మరో రిజిస్ట్రేషన్ చూపిస్తున్నారు. చంద్రగిరి ప్రజలు ఎప్పటికప్పుడు తమ పట్టాలు ఆన్లైన్ లో చెక్ చేసుకోవాలని చంద్రగిరి వైకాపా ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. . ఓ వృద్ధ దంపతులు కొన్న భూమిని, కూటమికి చెందిన మంత్రి అనగాని, ఎమ్మెల్యే నాని కబ్జా చేశారు.. తిరుపతి రూరల్ తహశీల్దార్ జనార్దన్ రాజు ఓ టీడీపీ కార్యకర్త, అశోక్ రెడ్డికి రిజిస్ట్రేషన్ చేయించేలా డాక్యుమెంట్ సృష్టించారు.. ఎమ్మెల్యే నాని కోట్లలో అవినీతికి పాల్పడుతూ, వేలకోట్ల ఆస్తులు కాజేస్తున్నారు.. ధర్నాలు చేసే స్థాయికి బాధితులను తోసుకొచ్చారంటే చంద్రగిరిలో అక్రమాలు భారీగా జరుతున్నాయని అర్థం. మంత్రి అనగాని, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రోత్సాహంతోనే కలెక్టర్ బదిలీ కాలేదు. ప్రభుత్వ భూములు మ్యుటేషన్ చేసి, ఎమ్మెల్యే నాని పట్టాలు చేయిస్తున్నారు.. చీఫ్ సెక్రటరీ స్థాయికి వెళ్లాల్సిన కలెక్టర్, ఇలాంటి తప్పులు చేసి భవిష్యత్ పాడు చేసుకోవద్దు. తుడా అప్రూవల్ రావాలంటే 2 నెలలు పడుతుంది... అలాంటిది అవిలాల భూమికి రెండు వారాల్లో ఎలా అప్రూవల్ వచ్చిందని అన్నారు. దీనికి బాధ్యుడు రూరల్ తహసీల్దార్ జనార్దన్ రాజు. సంతకాలు పెట్టడానికే తహశీల్దార్ జనార్దన్ రాజును ఇక్కడకు నాని తీసుకొచ్చారు. 2 ఏళ్ల తరువాత జనార్దన్ రాజు జైలుకు వెళ్లడం ఖాయం. జనార్దన్ రాజుపై అన్ని రకాల విచారణలు చేయిస్తాం. ప్రభుత్వ భూమిని రాత్రికి రాత్రి ఎలా పట్టా చేయించారు...? అక్రమంగా పట్టాలు చేసుకున్న వాటిని రద్దు అయ్యేలా చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే నాని మాటలు నమ్మి తమ ఆధార్ లతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. రూ.100 కోట్ల భూమిని కొనుగోలు చేసే స్థాయిలో అశోక్ లేదు. అశోక్ ఎవరికీ బినామినో అందరికి తెలుసు. అది ప్రభుత్వ సభ?. ఆ సభకు వచ్చిన మహిళకు భోజనం కూడా పెట్టలేదు. ఆ సభను, మేము అసలు పట్టించుకోలేదు.. మాపై ఎన్ని కేసులు పెట్టిన వెనకడుగు వేయం.

## వీబీఆర్ కళాశాలలో ఘనంగా పోలీసుల అవగాహనా సదస్సు?

**రేణిగుంట :** యువత సన్మార్గంలో నడిచి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలనే సదుద్దేశంతో, గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని వీబీఆర్ కళాశాలలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఒక భారీ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'ఈగల్' ఇన్‌స్పెక్టర్, గాజుల మన్యం సిఐ మంజునాథ్ ఎస్సై హరీష మరియు వారి పోలీసు బృందం పాల్గొని విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈగల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ?మాదకద్రవ్యాల నివారణ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని క్షణికావేశంలో వ్యసనాలకు బానిసలైతే జీవితాలు మరియు కెరీర్ నాశనమవుతాయని హెచ్చరించారు. కళాశాల పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయించినా, వినియోగించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఇన్స్పెక్టర్ మరియు గాజుల మన్యం సిఐ మంజునాథ్ ఎస్సై హరీష బి.వి.ఆర్ కళాశాల సిబ్బంది కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

## రూ. 2కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ఎర్ర చందనం అక్రమ రవాణా ను అడ్డు కోవడం లో ప్రతేక ఆపరేషన్ చేపట్టిన రెడ్ శాండిల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అనంతపురం జిల్లాకు చెందిన నల్లాని నంద కుమార్( 32)నల్లాని జయ రామయ్య, బొట్టు రాఘవేంద్ర లను ప్రత్యేక ఆపరేషన్ చేపట్టిన టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం చెట్లను నరికించి ఢిల్లీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తరలిస్తున్న ప్రధాన స్మగ్లింగ్ నెట్‌వర్క్ బట్టబయలు. ? టాస్క్ ఫోర్స్ బృందాన్ని టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ యల్. సుబ్బ రాయుడు ఐ.పి.యస్ గారు ప్రత్యేకంగా

## వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి జూన్ 25:--** జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖలకు చెందిన అన్ని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో వసతి, సౌకర్యాలు, మౌలిక వసతులు, మరమ్మత్తుల అవసరాలు తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులు ,సంక్షేమ వసతి గృహ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అభ్యసించేలా వసతి గృహాల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అన్ని వసతి గృహాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ప్రతి వసతి గృహంలో స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు, మరుగుదొడ్లు, స్నానాల గదులు, తగిన గాలి, వెలుతురు ఉండేలా చూడాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రతి గదిలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన మరమ్మత్తులు,తదితరాలకు అంచనా ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి వారి సంక్షేమం, ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని హాస్టల్ సంక్షేమ అధికారులకు సూచించారు. ముఖ్యంగా బాలికల వసతి గృహాల్లో మరుగుదొడ్లు, స్నానాలగదులు,తలుపులు,రన్నింగ్ వాటర్, తదితర సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని, చిన్నచిన్న మరమ్మత్తులు అవసరమైనవాటిని వెంటనే చేపట్టాలని, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుకూలంగా వసతి గృహాల నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్‌సీడీవో జగదీష్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వెంకటేష్, సహాయ సంక్షేమ అధికారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను, పరీక్షల విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిన కేంద్ర ప్రభుత్వం

**సికింద్రాబాద్ :** కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను, పరీక్షల విధానాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు దీపక్ జాన్ మండిపడ్డారు. ఇటీవల నీట్ పరీక్షకు సంబంధించిన పరీక్ష పత్రాలు లీకైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపడుతూ వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం పరీక్షలు నిర్వహించడంలో పూర్తి విఫలమైందని తీవ్ర విమర్శలు చేశారు.నీట్ పరీక్ష రద్దవడంతో విద్యార్థులు తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యలకు చేసుకున్నారని ప్రైవేటు కోచింగ్ సెంటర్లలో లక్షల రూపాయలు కట్టి నేర్చుకున్న విద్య పేపర్ లీకేజీతో పూర్తిగా నీరుగారిపోయిందని అన్నారు.. ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజల్లో విద్యార్థులలో ఎండగడుతున్నట్టు వెల్లడించారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది వైద్య విద్యార్థులు రాసి నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష పత్రాలు లీక్ అవడం కేంద్ర ప్రభుత్వ అసమర్థతకు తార్కాణమని అన్నారు. ఇటీవల రద్దయిన నీట్ పరీక్ష కోసం దేశవ్యాప్తంగా 1,32,000 కోట్ల రూపాయలను విద్యార్థుల నుండి తీసుకున్నారని అన్నారు. విద్యార్థుల నుండి పరీక్షలు అన్నీ పద్యంలో తీసుకున్న 1,32,000 కోట్ల డబ్బు దాదాపు 5 రాష్ట్రాల వార్షిక బడ్జెట్ కు సమానమని చెప్పారు. త్వరలోనే విద్యార్థులతో సమావేశమై నీట్ పేపర్ లీకేజీ పై విద్యార్థులకు అన్ని వివరాలు తెలియజేస్తామని అన్నారు.